క్లుప్తంగా

నిబంధనలకు అనుగుణంగా ఇళ్లు నిర్మించుకోవాలి



ఇంటి నిర్మాణాలను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్

మోత్కూరు: మున్సిపాలిటీ నిబంధనలకు అనుగుణంగా ఇళ్లు నిర్మించుకోవాలని, నిబంధనలకు విరుద్ధంగా బాల్కనీలు, మెట్లు ముందుకు నిర్మిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ హెచ్చరించారు. శనివారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని పలు ఇళ్ల నిర్మాణాలను సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఆయన వెంట కౌన్సిలర్లు పురుగుల వెంకన్న, బొడ్డుపల్లి కళ్యాణ్‌చక్రవర్తి, కూరెళ్ల కుమారస్వామి, కోఆప్షన్ సభ్యులు గనగాని నరసింహ, మజీద్, మున్సిపల్ సిబ్బంది శ్రవణ్, సంతు, మోహన్, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

ట్రినిటీ స్కూల్‌లో నీలిరంగు దినోత్సవం



నీలిరంగు దుస్తుల్లో చిన్నారులు, ఉపాధ్యాయులు

చౌటుప్పల్: పట్టణ కేంద్రంలోని ట్రినిటీ హైస్కూల్‌లో శనివారం నీలిరంగు దినోత్సవం నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల, చైర్మన్ కేవీబీ కృష్ణారావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. చిన్నారులకు నీలిరంగు విశిష్టతను తెలిపారు.

పద్మశాలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శిగా అనసూయ



రవ్వ అనసూయ

రామన్నపేట: పద్మశాలీ సంఘం మహిళా విభాగం జిల్లా సహాయ కార్యదర్శిగా మండలంలోని వెల్లంకి గ్రామ ఉపసర్పంచ్ రవ్వ అనసూయ నియామకమయ్యారు. ఈమేరకు శనివారం సంఘం జిల్లా అధ్యక్షుడు చిక్క వెంకటేశ్వర్లు ఉత్తర్వులు జారీ చేశారు.

యాదవ విద్యావంతుల ఐక్యవేదిక మండల అధ్యక్షుడిగా సృజన్



సృజన్‌యాదవ్

భూదాన్‌పోచంపల్లి: యాదవ విద్యావంతుల ఐక్యవేదిక మండల అధ్యక్షుడిగా భూదాన్‌పోచంపల్లి పట్టణ కేంద్రానికి చెందిన దొడ్డమోని సృజన్‌కుమార్ ఎన్నికయ్యారు. శనివారం జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి ఆనంద్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు చలకాని వెంకటేశ్‌యాదవ్, సృజన్‌యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నికై నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో అయోధ్య యాదవ్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా ప్రభాకర్

మోటకొండూర్: యూత్ కాంగ్రెస్ మోటకొండూర్ మండల అధ్యక్షుడిగా కొమ్మగాని ప్రభాకర్ శనివారం నియామకమయ్యారు. ఈమేరకు ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆయనకు నియామకపత్రం అందజేశారు.

రాజాపేటలో నరేష్..

రాజాపేట: యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా ఇంజ నరేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ద్వారా నియామకపత్రం అందుకున్నట్లు శనివారం ఆయన తెలిపారు. ఈమేరకు మండల నాయకులు అభినందనలు తెలిపారు.

దేవాలయానికి విరాళం



విరాళం అందజేస్తున్న లోక పాండు

రాజాపేట: మండలంలోని రఘునాథపురం గ్రామంలో ఉన్న శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయానికి ధూప దీప నైవేద్యం కోసం లోక పాండు దేవిక దంపతులు శనివారం రూ. 1,01,116లను విరాళాన్ని ఆలయ వైస్ చైర్మన్ రాచకొండ స్వామికి అందజేశారు. కార్యక్రమంలో అర్చకులు శ్రీకృష్ణమాచార్యులు, కమిటీ సభ్యులు బోగ లక్ష్మీనారాయణ, బొడ్డుల వెంకటేశం, సామల భాస్కర్, వల్లకాటి బాబూరావు, చింతపండు శ్రీధర్, బిజ్జాల ఆంజనేయులు, బింగి శివరాజ్, కటుకం శ్రీను, చెన్న బాలసిద్దులు, సంతోస్, నాగభూషణం, గణేష్ పాల్గొన్నారు.

వర్షాలు కురవాలని పూజలు

సంస్థాన్ నారాయణపురం : వర్షాలు కురవాలని శనివారం సంస్థాన్‌నారాయణపురం మండలంలోని గుజ్జ గ్రామంలో గ్రామస్తులు శివాలయం, బొడ్రాయికి పూజలు నిర్వహించి, జలాభిషేకం చేశారు. కార్యక్రమంలో వెలిజాల రామచంద్రమ్, రాచకొండ రాజు వెలిజాల శ్రీను, పర్సనబోయిన భాస్కర్, శివ, శ్రీకాంత్, లింగస్వామి తదితరులున్నారు.

వేధిస్తున్న నిధుల కొరత

- కొండమడుగులో అసంపూర్తిగా పశువైద్యశాల భవనం
- రెండేళ్లుగా నిలిచిన నిర్మాణ పనులు
- ఇబ్బందులు పడుతున్న సిబ్బంది



అసంపూర్తిగా నిలిచిపోయిన పశు వైద్యశాల భవనం

బీబీనగర్: మండలంలోని కొండమడుగు గ్రామంలో సంత వద్ద ఉన్న పశువైద్యశాల భవనం శిథిలావస్థకు చేరడంతో నూతన భవన నిర్మాణానికి పనులు చేపట్టారు. కానీ ఈ పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. దీంతో సిబ్బంది చెట్లకిందే విధులు నిర్వహిస్తూ ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి మంగళవారం గ్రామంలో జరిగే పశువుల సంతలో వేలకొద్దీ పాడి గేదెలు, పశువులు తరలిస్తారు. కానీ పశు వైద్యశాల అందుబాటులోకి రాకపోవడంతో పశువులు సరైన వైద్య చికిత్సకు నోచుకోలేకపోతున్నాయి.

నిధులు లేకపోవడంతో..

గ్రామంలోని పాత పశు వైద్యశాలను కూల్చివేసి 2021లో నూతన భవన నిర్మాణ పనులు చేపట్టారు. దీని నిర్మాణానికి డిస్ట్రిక్ మినరల్ ఫండ్ నుంచి రూ.11లక్షలు మంజూరయ్యాయి. భవనం పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చేందుకు నిధులు సరిపడా లేకపోవడంతో సదరు కాంట్రాక్టర్ పనులు నిలిపివేశాడు. ఇంకా భవనంలోని ఫ్లోరింగ్, టాయిలెట్స్, డోర్స్, విండోస్, పెయింటింగ్ తదితరాలకు సంబంధించి రూ.10లక్షల పనుల వరకు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రజాప్రతినిధులు స్పందించి, భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం

పశువుల సంత కలిగి ఉండి సమీప గ్రామాలకు అందుబాటులో ఉన్న కొండమడుగు పశు వైద్యశాల భవనం పనులు పూర్తికాకుండా మధ్యలోనే నిలిచిపోయాయి. దీంతో వైద్య సేవలు అందించడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. మందులను, వైద్య పరికరాలను బయటే పెట్టుకుని వైద్య సేవలు కొనసాగిస్తున్నాం.

– ఉష, మండల పశు వైద్యాధికారి, బీబీనగర్

ఇళ్ల స్థలాల పంపిణీకి చర్యలు తీసుకోవాలి

భువనగిరిటౌన్: భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో పేదలు 3వేల ఇళ్ల స్థలాలు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం భువనగిరిలో సీపీఐ పట్టణ, మండల శాఖ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ ఇళ్ల స్థలాలు పంపిణీ చేసి, ప్రభుత్వం ప్రకటించిన గృహలక్ష్మి పథకం కింద రూ.10లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, భువనగిరి మండల కార్యదర్శి ముదిగొండ రాములు భువనగిరి పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వస్తువుల అభిలాష్, పట్టణ సహాయ కార్యదర్శి చింతల మల్లేశం, మండల కార్యవర్గ సభ్యుడు ఉడుత రాఘవులు, మండల కౌన్సిల్ సభ్యులు చింతల పెంటయ్య కోట శంకర్, చిక్క భిక్షపతి బద్దం వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలని ఎమ్మెల్యేకు వినతి



ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న మెహర్‌నగర్ గ్రామస్తులు

భూదాన్‌పోచంపల్లి: మండలంలోని మెహర్‌నగర్, జలాల్‌పురం గ్రామాల మధ్య చిన్నేటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలని మెహర్‌నగర్ గ్రామస్తులు కోరారు. ఈమేరకు వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్, మెహర్‌నగర్ సర్పంచ్ సిర్పంగి స్వాతివెంకటేశ్ ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని హైదరాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. వర్షాకాలంలో రెండు గ్రామాల మధ్య ఉన్న చిన్నేటిపై ఉన్న లోలెవల్ బ్రిడ్జిపై నుంచి వరద ప్రవహిస్తుండటంతో రాకపోకలు బంద్ అవుతున్నాయన్నారు. హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. వారిలో ఎంపీపీ మాద్గుల ప్రభాకర్‌రెడ్డి, ఉపసర్పంచ్ ఆకుల రాంచంద్రం, బీఆర్ఎస్ మండల ప్రధానకార్యదర్శి చిల్వేరు బాలనర్సింహ, రెవెల్లి శ్రీను, గ్రామశాఖ అధ్యక్షుడు లింగస్వామి, పబ్బు వెంకటేశ్ తదితరులున్నారు.

విద్యారంగానికి నిధులు కేటాయించాలి

భువనగిరి : బడ్జెట్‌లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని ఎస్ఎస్‌యూఐ రాష్ట్ర నాయకుడు నోముల తరుణ్ కోరారు. శనివారం భువనగిరి మండలంలోని అనంతారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను ఆయన సందర్శించారు. పాఠశాలలో మరుగుదొడ్లు, నీటి సౌకర్యం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. సరిపడా తరగతి గదులు లేవన్నారు. ఆయన వెంట నోముల కమల్, రాకేష్, మల్లికార్జున్, సందీప్, కార్తీక్, సురేష్, ఉమాశంకర్, నందు తదితరులు ఉన్నారు.



పైకప్పు కూలిపోయిన పాఠశాల తరగతి గదిని పరిశీలిస్తున్న ఎస్ఎస్‌యూఐ నాయకులు

స్కూల్ బ్యాగుల పంపిణీ



స్కూల్ బ్యాగులు పంపిణీ చేస్తున్న రాజు

భువనగిరి: యువ టీం ఆధ్వర్యంలో శనివారం భువనగిరి పట్టణంలోని అర్బన్ కాలనీలో గల కాకినాడ బస్తీ ప్రాథమిక పాఠశాలలోని 140 మంది పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యువ టీం కన్వీనర్ సూదగాని రాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు యువ టీం ఆధ్వర్యంలో కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నరేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు సామ్‌సన్, శ్రీదేవి, ఇందుమతి, యువ టీం సభ్యులు కిషోర్, సూదగాని హరిష్, సన్ని, సాయి, తేజ, సాయిచరణ్, వరుణ్ పాల్గొన్నారు.

కార్మికులకు ప్రమాదబీమా వర్తింపజేయాలి



యాదగిరిగుట్ట మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న కార్మికులు



రాజాపేటలో కార్మికులకు సంఘీభావం తెలుపుతున్న బీర్ల అయిలయ్య



మోటకొండూర్‌లో మోకాళ్లపై కూర్చుని నిరసన తెలుపుతున్న పంచాయతీ కార్మికులు

బొమ్మలరామారం: పంచాయతీ కార్మికులను రెగ్యులర్ చేసి, వేతనాలు పెంచి ప్రమాద బీమా వర్తింపజేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సూదగాని హరి శంకర్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం బొమ్మలరామారం మండల కేంద్రంలో కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు జగ్గర్ల ఆనంద్ గౌడ్, తిరుమల కృష్ణగౌడ్, తూంకుంట గణేష్, గులారి నర్సింహ, బాబు గణేష్, ర్యాకల శ్రీశైలం, సిద్దెంకి యాదగిరి, గంగోజి లక్ష్మీకాంతం, బాలయ్య, అండమ్మ, బాలమణి, మైసయ్య, ఎల్లమ్మ, అమీర్ అలీ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: పంచాయతీ కార్మికులు యాదగిరిగుట్ట పట్టణంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె శనివారం కొనసాగింది. జేఏసీ మండల అధ్యక్షుడు రామనర్సయ్య, బాలరాజు, శ్రీనివాస్, సత్తయ్య, నర్సింహ, స్వామిదాసు, నవీన్ స్వప్న, జగత్‌రెడ్డి, సత్యనారాయణ, మొగులయ్య తదితరులున్నారు.

గుండాల: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మె శనివారం మండల కేంద్రంలో కొనసాగింది. ఈ సందర్భంగా వంటా వార్పు చేపట్టారు. కార్యక్రమంలో శేఖర్, పరుశరాములు, శ్రీశైలం, రామకృష్ణ, గిరిబాబు, యాదయ్య, రాములు, లవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్: గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె శనివారం 10వ రోజుకు చేరుకుంది. దీక్షా శిబిరాన్ని పలువురు నాయకులు సందర్శించి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో పాలడుగు సుధాకర్, పొట్ట యాదమ్మ, ఎలువర్తి నర్సింహ, పాపయ్య, శ్రీను, పాష, దేవయ్య తదితరులున్నారు.

రాజాపేట: గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. శనివారం రాజాపేట మండల పరిషత్ కార్యాలయం వద్ద సమ్మె చేస్తున్న కార్మికులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారికి రూ. 10వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్, పంచాయతీ కార్మికుల జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి: తుర్కపల్లి మండలంలో గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెకు సీపీఐ మండల నాయకులు శనివారం మద్దతు తెలిపారు. సీపీఐ మండల కార్యదర్శి సిలివేరు దుర్గయ్య మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ కార్యవర్గ సభ్యుడు దాసరి బాలయ్య, మండల నాయకుడు కోట యాదయ్య, పంచాయతీ కార్మిక సంఘం అధ్యక్షుడు లక్ష్మీనర్సింహ, ఉపాధ్యక్షుడు ఎరుకల స్వామిగౌడ్, శ్రీశైలం, కృష్ణ, శేఖర్, మల్లేశ్, రాజు, మహేశ్, ప్రశాంతి, ఆశీర్వాదం తదితరలు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో చేపట్టిన గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె శనివారం 10వ రోజుకు చేరుకుంది. సమ్మెలో కార్మికులు పెండెం సత్యపాల్, నోముల స్వామి, కూరెళ్ల కిష్టయ్య, పద్మ, లలిత, పత్తెపురం సుదాకర్, చెన్నూరి నర్సింహ, రామనర్సయ్య పాల్గొన్నారు.

రామన్నపేట: గ్రామపంచాయతీల్లో మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి నెలకు రూ.19,500 కనీస వేతనాన్ని చెల్లించాలని గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలడుగు సుధాకర్, రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ డిమాండ్ చేశారు. శనివారం రామన్నపేటలో జరిగిన పంచాయతీ కార్మికుల సమ్మెలో వారు పాల్గొని మాట్లాడారు. కార్మికులు పట్టణంలో ర్యాలీ నిర్వహించి భిక్షాటన చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బందెల భిక్షం, కార్యదర్శి గడ్డం ఈశ్వరయ్య నాయకులు గొరిగె సోములు, నకిరేకంటి రాము, శుభకోటి శ్రీనివాసచారి, కందుల నర్సింహ, ఉప్పునూతల నర్సింహ, పాలెం స్వామి, జింక లింగయ్య, బొడ్డు రమేష్, గాదె నర్సింహ, యాదమ్మ, రేణుక, సుగుణమ్మ, లక్ష్మి, ఆవనగంటి మహేష్, దండిగ సైదులు పాల్గొన్నారు.

వలిగొండ: వలిగొండలో గ్రామపంచాయతీ కార్మికులు శనివారం ఎంపీడీఓ కార్యాలయం నుంచి ర్యాలీగా వెళ్లి తోరూర్ చౌరస్తాలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి తమ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. వారిలో వడ్డె బోయిన వెంకటేశం, తుర్కపల్లి సురేందర్, కొండె నర్సింహ, ఎడవెల్లి ఎలమయ్య, సూరారం మధు, రాజు, పోలేపాక రాజు, కందుల లింగస్వామి, శ్రీనివాస్, స్వామి, ఎల్లంకి స్వామి, పోలేపాక రాములు, కౌసల్య, మట్టిపెల్లి లింగస్వామి, దేశపాక అంజయ్య, పోలేపాక లలిత, రేణుక, ఇక్కుర్తి పుష్ప, బుంగమట్ల శంకరయ్య తదితరులు ఉన్నారు.

మోటకొండూర్: తమ డిమాండ్లను నెరవేర్చాలని పంచాయతీ కార్మికులు మోటకొండూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట శనివారం మోకాళ్లపై కూర్చుని నిరసన తెలిపారు. కార్యక్రమంలో కొల్లూరు ఆంజనేయులు, పరమేశ్వర్, గణేష్, వీరస్వామి, భిక్షపతి, రామచందర్, స్వామి, యాదయ్య, బాబు, కవిత, అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ అప్‌డేట్ చేయించుకోవాలి

భువనగిరిటౌన్: సీఎస్‌సీ కేంద్రాల్లో ఆధార్ కార్డు అప్‌డేట్ చేయించుకోవాలని సీఎస్‌సీ జిల్లా మేనేజర్ శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. భువనగిరి బస్టాండ్ సమీపంలో ఉన్న ఆధార్ సెంటర్‌లో కార్డులోని అడ్రస్ మార్పు, కొత్త ఆధార్, మొబైల్ నంబర్ లింక్, బయోమెట్రిక్ అప్‌డేట్ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. వివరాలకు 93982 62848, 72177 36013 నంబర్లను సంప్రదించాలని కోరారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

అడ్డగూడూరు: మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన రమేష్‌కు రూ.60వేలు, కోటమర్తికి చెందిన చందుకు రూ.24వేలు, జానకిపురం గ్రామానికి చెందిన ఉదయ్ కిరణ్‌కు రూ.18 వేలు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరయ్యాయి. ఈ చెక్కులను ఎంపీపీ దర్శనాల అంజయ్య, జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతిఅయోధ్యలు లబ్ధిదారులకు శనివారం స్థానికంగా అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీలం రాములు, నరేష్, నరేందర్, ప్రదీప్, లక్ష్మణాచారి పాల్గొన్నారు.

మోత్కూరులో..

మోత్కూరు: మండలంలోని దత్తప్పగూడెం గ్రామానికి చెందిన సూదగాని వీరస్వామికి సీఎంఆర్ఎఫ్ నుంచి రూ.23 వేల చెక్కు మంజూరైంది. ఈ చెక్కును శనివారం మున్సిపల్ కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ కంచర్ల అశోక్‌రెడ్డి లబ్ధిదారుడికి అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, దత్తప్పగూడెం గ్రామ అధ్యక్షుడు బండి వెంకటేష్, సమ్మయ్య, ధనుంజయ్ తదితరులున్నారు.

నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న యూఎస్‌పీసీ నాయకులు

భువనగిరి: నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ప్రతినిధులు మెతుకు సైదులు, భాస్కర్ అన్నారు. ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దశల వారి పోరాట కార్యక్రమాలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను శనివారం భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రీబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పీఆర్‌సీ కమిటీ వేయాలన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి జీఓ నంబర్ 317 బాధితులకు న్యాయం చేయాలని కోరారు. యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో ఈ నెల 18,19వ తేదీల్లో మండల కేంద్రాల్లో బైక్ ర్యాలీలు, ఆగస్టు 12న జిల్లా స్థాయిలో ర్యాలీలు, ధర్నా, ఆగస్టు మూడో వారంలో జిల్లా కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో మహాధర్నా ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు బాలయ్య, నర్సింహారెడ్డి, సత్తయ్య, కృష్ణ, మురళీ, సయ్యద్, జంగారెడ్డి, బాలనర్సయ్య, శ్రీనివాచారి, ఖలీమోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

'ఆలేరు'ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వ విప్



మాట్లాడుతున్న కర్రె వెంకటయ్య

యాదగిరిగుట్ట: ఆలేరు నియోజకవర్గాన్ని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, మల్లాపురం సర్పంచ్ కర్రె వెంకటయ్య అన్నారు. యాదగిరిగుట్టలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆలేరు అభివృద్ధిపై బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావు అవగాహన లేకుండా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. నియోజకవర్గంలో రోడ్ల వెడల్పు పనులు, మట్టి రోడ్లను బీటీలుగా మార్చిన ఘనత గొంగిడి సునీతకే దక్కిందన్నారు. సమావేశంలో జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, మండల సెక్రటరీ జనరల్ కసావు శ్రీనివాస్‌గౌడ్, రైతు బంధు జిల్లా డైరెక్టర్ మిట్ట వెంకటయ్యగౌడ్, యూత్ విభాగం మండల సెక్రటరీ జనరల్ భీమగాని నర్సింహాగౌడ్, మాజీ ఉపసర్పంచ్ కట్ట మల్లేష్‌గౌడ్, నాయకులు పాండవుల భాస్కర్‌గౌడ్ తదితరులున్నారు.

సంక్షిప్త సమాచారం

→ యాదాద్రిలో ఎమ్మెల్సీ శంభీర్‌పూర్ రాజు పూజలు

యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని శనివారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీర్‌పూర్ రాజు తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆయనకు ఆచార్యులు సంప్రదాయంగా స్వాగతం పలికారు. వారికి ఆచార్యులు వేద ఆశీర్వచనం చేయగా, అధికారులు లడ్డూ ప్రసాదం అందజేశారు. అంతకు ముందు వైకుంఠద్వారం వద్ద విప్ శంభీర్‌పూర్ రాజుకు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, ఆవుల సాయి, కసావు శ్రీనివాస్‌గౌడ్, భీమగాని నర్సింహగౌడ్, ముక్కెర్ల సతీష్, శ్రీనివాస్‌లు స్వాగతం పలికారు.

→ పనులు మొదలుపెట్టాలి

భువనగిరిటౌన్: భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదాన పనులు మొదలుపెట్టాలని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అతహర్ డిమాండ్ చేశారు. శనివారం కళాశాల మైదానంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. అధికారులు, స్థానిక ఎమ్మెల్యే స్పందించి క్రీడా మైదానం పనులు ప్రారంభించి అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, హాకీ, వాకర్స్‌కు అనుగుణంగా క్రీడా మైదానం ఏర్పాటు చేయాలన్నారు. లేనిపక్షంలో క్రీడాకారులందరితో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు సాయి నివాస్, మైనారిటీ అధ్యక్షుడు వాహేద్, నాయకులు అసద్, జుబైర్, ఇర్ఫాన్, కబీర్, ఖాలేద్ పాల్గొన్నారు.

→ ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

భువనగిరి : అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లగొర్ల మోదిరాందేవ్ కోరారు. ఈమేరకు శనివారం డీఈఓ నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. వారిలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా కన్వీనర్ వనంటి వెంకటేష్, సంతోష్, రామకృష్ణగౌడ్, మధుకర్, శ్రీను తదితరులున్నారు.

→ స్వర్ణకారులను ఆదుకోవాలి

ఆత్మకూరు(ఎం) : తెలంగాణ ప్రభుత్వం స్వర్ణకారులను ఆదుకోవాలని స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షుడు కొండపర్తి బాలాచారి కోరారు. శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో జరిగిన స్వర్ణకారుల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. దళితబంధు మాదిరిగానే స్వర్ణకారులకు రూ.10లక్షల ఆర్థికసాయం అందించాలన్నారు. 50 సంవత్సరాలు దాటిన ప్రతి స్వర్ణకారుడికి రూ.3వేల పింఛన్, విశ్వకర్మలకు రాష్ట్రస్థాయిలో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. స్వర్ణకారుల సంఘం మండల అధ్యక్షుడు సిద్దివిజయ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నాయకులు సంతోష్‌కుమార్, శ్రీకాంతాచారి, సత్యనారాయణచారి, నరసింహాచారి, భిక్షమాచారి, రమేష్ పాల్గొన్నారు.

→ సౌకర్యాలు కల్పించాలి

భువనగిరిటౌన్: ఈనెల 20 నుంచి మొహర్రం నెల ప్రారంభం కానుండడంతో పీర్ల కొట్టాల వద్ద పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కోరుతూ షియా ముస్లిం అసోసియేషన్ అధ్యక్షుడు సయ్యద్ రజాహుస్సేన్ శనివారం కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు. భువనగిరి పట్టణంలోని వివిధ వార్డుల్లో ఉన్న ఆషూర్‌ఖానాల వద్ద వీధి దీపాలు, తాగునీరు, సానిటేషన్ సౌకర్యాలు కల్పించాలన్నారు.

→ సమావేశానికి పెద్దఎత్తున హాజరుకావాలి

భువనగిరిటౌన్: ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధతకు ఆగస్టు 2వ వారంలో హైదరాబాద్‌లో నిర్వహించే మాదిగ, ఎస్సీ ఉపకులాల సమావేశానికి పెద్దఎత్తున హాజరుకావాలని మాదిగల, ఎస్సీ ఉపకులాల సంఘం నాయకుడు సూరన్న పిలుపునిచ్చారు. శనివారం భువనగిరిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు రవి, చంద్రస్వామి, రామకృష్ణ, శంకర్, దేవేందర్ ఉన్నారు.

→ మధ్యాహ్న భోజన కార్మికుల రాస్తారోకో

భువనగిరిటౌన్: తమ డిమాండ్లను నెరవేర్చాలని మధ్యాహ్న భోజన కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శనివారం భువనగిరి పట్టణంలోని జగ్జీవన్‌రాం చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోరేటి రాములు, ఎండీ ఇమ్రాన్, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జిన్న కృష్ణ, ముంతాజ్ బేగం, ఉపాధ్యక్షురాలు వసంత, బుచ్చమ్మ, అనసూర్య, లక్ష్మి, స్వప్న, సంధ్య, సామల పద్మ, నిర్మల, అరుణ, వసంత, యాదమ్మ, రాజమ్మ, వాణి, అండాలు తదితరులు పాల్గొన్నారు.

→ నేడు సింగారంలో ఉచిత వైద్యశిబిరం

రాజాపేట: మండలంలోని సింగారం గ్రామంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ కర్ల కర్ణాకర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. హీల్ సొసైటీ, ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రి హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిబిరంలో రొమ్ము, నోటి, గర్భకోశ క్యాన్సర్ల తోపాటు బీపీ, షుగర్, థైరాయిడ్, బ్లడ్ గ్రూప్, యూరిక్ ఆసిడ్, సీబీపీ, ఎల్ఎఫ్‌టీ వంటి పరీక్షలు ఉచితంగా చేయనున్నట్లు పేర్కొన్నారు.

→ 17న మెగా రక్తదాన శిబిరం

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో సోమవారం జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో రెడ్‌క్రాస్ సొసైటీ మండల శాఖ ఆధ్వర్యంలో నేతాజీ, శివాజీ యువజన సంఘాల సహకారంతో మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు రెడ్‌క్రాస్ సొసైటీ మండల శాఖ చైర్మన్ పూర్ణచందర్‌రాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శిబిరానికి రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి, తహసీల్దార్ జయమ్మ, ఎంపీడీఓ యాదగిరి, డైరెక్టర్లు గుణగంటి భిక్షమయ్య, పెసరు శంకర్ రెడ్డి, క్యాంప్ చైర్మన్ నాతి భిక్షపతి హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

→ పశువైద్య శిబిరం ఏర్పాటు

ఆలేరురూరల్: ఆలేరు మండలంలోని మందనపల్లి గ్రామంలో మదర్ డెయిరీ పాల ఉత్పత్తిదారుల సహకారం సంఘం సొసైటీ ఆధ్వర్యంలో శనివారం దాదాపు 300 పశువులు, గేదెలకు పశువైద్యాధికారులు గాలికుంటు వ్యాక్సినేషన్ వేశారు. కార్యక్రమంలో పాలంఘం చైర్మన్ కృష్ణ, చైతన్య, శ్రీనివాస్, సురేష్, పాల సంఘం డైరక్టర్లు పాల్గొన్నారు.

→ ఆర్థికసాయం అందజేత

గుండాల: మండలంలోని వస్తాకొండూర్ గ్రామంలో మంద చంద్రమ్మ, సురుగురు స్వప్న ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వ విప్ గొంగిడి సునీత సహకారంతో రూ.5 వేల చొప్పున వైస్ ఎంపీపీ మహేందర్‌రెడ్డి శనివారం ఆర్థికసాయం అందజేశారు. సర్పంచ్ పిట్టల హేమలత, పూర్ణచందర్, వీరమల్ల సోమన్న, పి.లక్ష్మయ్య, శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.

విద్యార్థుల సంఖ్యకనుగుణంగా మరుగుదొడ్లు నిర్మించాలి



మరుగుదొడ్లు పరిశీలిస్తున్న నాయకులు

మోత్కూరు: విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్మించి, వాటిని పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎస్ఎస్‌యూఐ మండల నాయకులు పల్లపు లేవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో మూత్రశాలలు, మరుగుదొడ్లు పరిశీలించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. నిధులు మంజూరు చేసి ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సదుపాయాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎస్‌యూఐ నాయకులు రామ్‌చరణ్, కిరణ్, రిక్కి, ప్రేమ్‌కుమార్ తదితరులున్నారు.

దరఖాస్తుదారులందరికీ ఆర్థికసాయం అందించాలి

భువనగిరిటౌన్: బీసీలకు రూ.లక్ష ఆర్థికసాయాన్ని దరఖాస్తు చేసుకున్న ప్రతిఒక్కరికీ అందించాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం కలెక్టర్ పమేలా సత్పతికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్ మాట్లాడారు. భువనగిరి పట్టణంలో దరఖాస్తు చేసుకున్న వారికి ఎలాంటి రాజకీయ ఒత్తిడి లేకుండా ఆర్థికసాయాన్ని నెలరోజుల్లో అందించాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీ సంఘాలతో కలెక్టరేట్ వద్ద ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో తంగళ్లపల్లి రవికుమార్, కుక్కదువు సోమయ్య, నక్కల ఆదినారాయణ, పచ్చల జగన్మోహన్, పిట్టల బాలరాజు, తాడూరి నరసింహ, సయ్యద్ ముల్తానిషా, పార్వతి మల్లేష్ సాదు విజయ్, ఎండీ యాకూబ్ తదితరులున్నారు.

పాఠశాలలో బోనాల సంబురాలు



బోనాల వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు

భువనగిరి: పట్టణంలోని జీనియస్ హైస్కూల్‌లో శనివారం బోనాల సంబురాలు నిర్వహించారు. విద్యార్థులు వివిధ వేషధారణల్లో నృత్యాలు చేశారు. విద్యార్థులకు ప్రిన్సిపాల్ సుధాకర్ బోనాల పండుగ ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ థామస్ చాకో, ఏఓ రవికుమార్, అకడమిక్ కోఆర్డినేటర్ జెయేష్ పటేల్, పీఈటీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.